మెయిన్

# టీ-మీడియా

సామాజికం.. ప్రజల పక్షం...

www.tmedia.net.in

సంపుటి : 8
సంచిక : 103
పేజీలు : 3

మంగళవారం 04 నవంబర్, 2025

GSTIN:36FDKPS1308P1ZX | Digital, tmedia.net.in

ఎడిటర్ : శనగపాటి మురళీకృష్ణ



జర్నలిజం ఉచిత శిక్షణ

టీ మీడియా (తెలుగు మీడియా) డిజిటల్ ఆధ్వర్యంలో జర్నలిజం వృత్తి శిక్షణ తరగతులు వారం (07) రోజులు పాటు రోజుకు గంట ఖమ్మంలో నిర్వహించబడును.

సిలబస్ : సమాచర సేకరణ, వార్త రచన, పని పద్ధతులు

కనీస విద్యార్హత ఇంటర్ :

ఆసక్తి ఉన్నవారు తమ బయోడేటా 8919710365 కి వాట్సాప్ చేయగలరు.

నోట్ ఎటువంటి ఫోన్ చేయవద్దు, శిక్షణ స్థలం, తేదీ తరువాత తెలియజేస్తాము.

ఇట్లు
టీ మీడియా కుటుంబం


# కబళించిన కంకర లోడు



## ఘోర రోడ్డు ప్రమాదం 21 మంది విగత జీవులు

- సీఎం దిగ్భ్రాంతి
- 7 లక్షల పరిహారం







**టీ మీడియా, నవంబర్ 3, చేవెళ్ల :**
తెలంగాణ రాష్ట్రంలో ఘోర రోడ్డు ప్రమాదం సంభవించింది. ఈ దుర్ఘటనలో 21 మంది ప్రాణాలు కోల్పోయారు. బస్సుపై కంకర లోడు పడిపోవడంతో పలువురు ప్రయాణికులు అందులో కూరుకుపోయారు. ఈ ఘటన ఎన్నో కుటుంబాల్లో విషాదాన్ని నింపింది. కొందరు తల్లిదండ్రులను కోల్పోగా.. మరికొందరు తమ పిల్లల్ని కోల్పోయారు. ఇక ఈ ఘటన ఓ కుటుంబంలో అంతులేని విషాదం నింపింది. ఒకే తల్లికి పుట్టిన ముగ్గురు అక్కాచెల్లెళ్లు మరణించారు..ఆర్టీసీ బస్సు తాండూరు నుంచి హైదరాబాద్ వెళ్తుండగా ఈ ప్రమాదం జరిగింది. బస్సులో సుమారు 70 మంది ప్రయాణికులు ఉన్నట్లు సమాచారం. వీరిలో ఎక్కువగా విద్యార్థులు, ఉద్యోగులు ఉన్నట్లు తెలుస్తోంది. ఘోర ప్రమాదంపై ముఖ్యమంత్రి రేవంత్? రెడ్డి తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మృతుల కుటుంబాలకు రూ.7 లక్షల పరిహారంప్రకటించారు.

**15 మంది ప్రయాణికులను కాపాడిన పోలీసులు**

ఘటనా స్థలిలో సహాయక చర్యలు ముమ్మరంగా కొనసాగుతున్నాయి. ఇప్పటి వరకు 15 మంది ప్రయాణికులతో పాటు బస్సు కండక్టర్ రాధను స్థానిక పోలీసులు రక్షించారు. సహాయక చర్యలు జరుగుతున్న సమయంలో చేవెళ్ల సర్కిల్ ఇన్?స్పెక్టర్? భూపాల్ శ్రీధర్‌పైకి జేసీబీ ఎక్కడంతో ఆయన ఎడమ కాలికి గాయమైంది. సీఐను చేవెళ్ల హాస్పిటల్?కు తరలించి చికిత్స అందించారు. క్షతగాత్రుల కోసం గాంధీ ఆసుపత్రిలో ప్రత్యేక వార్డును ఏర్పాటు చేశారు. బాధితులు వస్తే చికిత్సనందించేందుకు సిద్ధంగా ఉన్నామని అక్కడి వైద్యులు తెలిపారు. పరిస్థితి విషమించిన వారికోసం వైద్య బృందాలు సిద్ధంగా ఉంచాలని సీఎం రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. హెల్త్ ఎమర్జెన్సీ తరహాలో గాయపడ్డ వారికి మెరుగైన వైద్యం అందించాలని అధికారులకు సూచించారు.

**విచారణకు ఆదేశించాం: మంత్రి**

ఈ ఘటనపై రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ స్పందించారు. రోడ్డు ప్రమాదంపై విచారణకు ఆదేశించామన్నారు. మృతుల కుంటుంబాలను ప్రభుత్వం ఆదుకుంటుందని చెప్పారు. టిప్పర్? లారీ రాంగ్? రూట్?లో వచ్చి బస్సును ఢీకొట్టినట్లు అధికారులు తెలిపారని చెప్పారు.


**చనిపోయిన వారి వివరాలు**

వికారాబాద్ జిల్లాకు చెందిన ఆర్టీసీ బస్సు డ్రైవర్ దస్తగిరిబాబా (35), మహారాష్ట్రకు చెందిన టిప్పర్ డ్రైవర్ కమలే ఆకాశ్ ,వికారాబాద్ శ్రీరామ్‌నగర్ తండా వాసి తారాబాయ్ (45) ,హైదరాబాద్ బోరబండకు చెందిన కల్పన (45) మృతి,భానూరుకు చెందిన బచ్చన్ నాగమణి (55) మృతి,దౌల్తాబాద్ మండలానికి చెందిన మల్లగండ్ల హనుమంతు (35),యాలాల మం. లక్ష్మీనారాయణపూర్‌కు చెందిన అఖిల రెడ్డి (22),హైదరాబాద్ బోరబండకు చెందిన గోగుల గుణమ్మ (60),తాండూరుకు చెందిన షేక్ ఖలాద్ హుస్సేన్ (76),తాండూరు వాసులు తాబస్సుమ్ జహాన్ (38), తాలియా బేగం ,తాండూరుకు చెందిన సాయిప్రియ, నందిని (18), తనూష ,కోఠి కళాశాలలో చదువుతున్న తాండూరుకు చెందిన ముస్కాన్ (21),యాలాల మండలం హాజీపురాకు చెందిన బండప్ప (42),చేవెళ్ల బస్సు ప్రమాదంలో పది నెలల చిన్నారి.



## ప్రధాని మోడీకి సవాలు విసిరిన తమిళనాడు సిఎం

**టీ మీడియా , నవంబర్ 3 ,చెన్నై :**
ప్రధాని మోడీకి డిఎంకె అధ్యక్షుడు, తమిళనాడు ముఖ్యమంత్రి స్టాలిన్ సవాలు విసిరారు. సోమవారం ఆయన ధర్మపురిలో డిఎంకె ఎంపి మణి కుమారుని వివాహానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. ఇటీవల బీహార్ ర్యాలీలో తమిళనాడుపై విభజన వ్యాఖ్యలు చేశారని, తమ రాష్ట్రానికి వచ్చి ఆ వ్యాఖ్యలు చేయగలరా అని ప్రధాని మోడీని నిలదీశారు. తమిళనాడులో కష్టపడి పనిచేసే బీహారీలపై దాడులు జరుగుతున్నాయని మోడీ ఆరోపించారని, కానీ తమ రాష్ట్రంలో కార్మికులపై హింసాత్మక దాడులు జరిగిన ఘటనలు లేవని అన్నారు. తమ రాష్ట్రానికి వచ్చే వారిని ఆదరించేలా ప్రజలు సోదరభావం మరియు సౌభ్రాతృత్వం కలిగి వున్నారని అన్నారు. ప్రజలందరికీ ప్రధానినని మర్చిపోయి బీహార్‌లో అసత్యాలను వ్యాప్తి చేశారని మండిపడ్డారు. తమ రాష్ట్రానికి వచ్చి అదే ప్రసంగం చేయాలని ఆయనను సవాలు చేస్తున్నానని అన్నారు. తమిళనాడులో పట్టు సాధించేందుకు బిజెపి తీవ్రంగా ప్రయత్నిస్తోందని, కానీ సాధ్యం కాలేదని అన్నారు., మోడీ వ్యాఖ్యల్లో ఆ ద్వేషం, నిరాశ వ్యక్తమైందని అన్నారు. తన సోదరుడు, విసిసి నేత థోల్ తిరుమావలన్ చెప్పినట్లుగా 2026లోనూ డిఎంకె-2.0 అధికారంలోకి వస్తుందని ప్రధాని విశ్వసించారని అన్నారు. 2021 అసెంబ్లీ ఎన్నికలు తమిళనాడును అన్నాడిఎంకె బానిసత్వం నుండి రక్షించడానికి ఉద్దేశించబడగా, 2026 అసెంబ్లీ ఎన్నికలు అన్నాడిఎంకె-బిజెపి దుష్ట కూటమి నుండి రాష్ట్రాన్ని రక్షించడమే లక్ష్యమని అన్నారు.



## వక్ఫ్ ఆస్తులపై అసదుద్దీన్ పిటిషన్

- విచారణకు అంగీకరించిన సుప్రీంకోర్టు

**టీ మీడియా , నవంబర్ 3 ,న్యూఢిల్లీ :**
వక్ఫ్ ఆస్తుల రిజిస్ట్రేషన్ గడువును పొడిగించాలంటూ ఎఐఎంఐఎం అసదుద్దీన్ ఒవైసీ దాఖలు చేసిన పిటిషన్ విచారణకు సుప్రీంకోర్టు సోమవారం అంగీకరించింది. విచారణ తేదీ ప్రకటిస్తామని భారత ప్రధాన న్యాయమూర్తి (సిజెఐ) బి.ఆర్.గవాయి, జస్టిస్ కె.వినోద్ చంద్రన్‌లతో కూడిన ధర్మాసనం పేర్కొంది. యుమీద్ పోర్టల్ కింద యూజర్ బై వక్ఫ్ తో సహా అన్ని వక్ఫ్ ఆస్తులను తప్పనిసరి రిజిస్ట్రేషన్ చేయడానికి సమయం పొడిగించాలని కోరుతూ అసదుద్దీన్ సహా పలువురు పిటిషన్లు దాఖలు చేసిన సంగతి తెలిసిందే.ఈ విషయాన్ని ముందస్తు తేదీన విచారించకపోవడంతో అత్యవసరంగా విచారించాలని ఒవైసీ తరపున వాదిస్తున్న న్యాయవాది నిజాం పాషా తెలిపారు. వక్ఫ్ తప్పనిసరి రిజిస్ట్రేషన్ కోసం ఆరునెలల గడువు ముగింపు దశకు చేరుకుందని అన్నారు. ఈ అంశంపై అసదుద్దీన్, ఇతరుల పిటిషన్‌లను అక్టోబర్ 28న విచారణకు ధర్మాసనం ముందుగా జాబితా చేసింది. అయితే వాటిని విచారణకు స్వీకరించలేకపోయింది.కొత్తగా సవరించిన చట్టంలోని 'వక్ఫ్ బై యూజర్' నిబంధనను తొలగించాలని కేంద్రం జారీ చేసిన ఆదేశం ప్రాథమికంగా ఏకపక్షం కాదని, కానీ వక్ఫ్ భూములను అక్రమంగా ప్రభుత్వాలు స్వాధీనం చేసుకునే అవకాశం ఉందని పిటిషన్ పేర్కొంది. సవరించిన చట్టంలోని వక్ఫ్ ఆస్తుల రిజిస్ట్రేషన్ కోసం ఆరునెలల గడువు ఇచ్చారని, తీర్పు వెలువడే సమయానికి ఐదు నెలలు గడిచాయని, ఇప్పుడు ఒక్క నెల మాత్రమే మిగిలి వుందని న్యాయవాది నిజాం పాషా పేర్కొన్నారు. అన్ని వక్ఫ్ ఆస్తులను జియో-ట్యాగింగ్, డిజిటల్ జాబితాను రూపొందించడానికి జూన్ 6న కేంద్రం ఏకీకృత వక్ఫ్ నిర్వహణ, సాధికారత, సామర్థ్యం మరియు అభివృద్ధి(ఉమీద్) చట్టం కేంద్ర పోర్టల్‌ను ప్రారంభించింది. ఉమీద్ పోర్టల్ ఆదేశం ప్రకారం, భారతదేశవ్యాప్తంగా నమోదైన అన్ని వక్ఫ్ ఆస్తుల వివరాలను ఆరునెలల్లోపు తప్పనిసరిగా అప్‌లోడ్ చేయాల్సి వుంది.

## ఎన్ని అవాంతరాలు ఎదురైనా పనులు పూర్తి

- నాగర్ కర్నూల్‌లో రేవంత్ రెడ్డి పర్యటన
- ఎస్ఎల్‌బీసీ టన్నెల్ పనుల సర్వే పరిశీలన



**టీ మీడియా,నవంబర్3, నాగర్ కర్నూల్:**
ఎస్ఎల్‌బీసీ టన్నెల్ పనుల పురోగతిని పరిశీలించామని, టన్నెల్‌ను పూర్తి చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఎంతో కృషి చేస్తోందని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. ఈ ప్రాజెక్టు 1983లో మంజూరైందని, ఇప్పటికీ పూర్తికాకపోవడం బాధాకరమని అన్నారు. నాగర్ కర్నూల్ జిల్లా మన్నేవారిపల్లెలో పర్యటించిన ఆయన, హెలీ మాగ్నటిక్ సర్వేకు సిద్ధంగా ఉన్న సర్వే హెలికాప్టర్, అధునాతన పరికరాలను పరిశీలించారు.

**పనుల్లో ఎన్నో అవాంతరాలు ఎదురయ్యాయి**

ఈ సందర్భంగా ఎస్ఎల్‌బీసీ టన్నెల్ బోర్ మిషన్‌తో పనులు చేయడం కష్టంగా మారిందని, పనులపై బీఆర్?ఎస్? నేతలు రాజకీయం చేయడం తగదని సీఎం హితవు పలికారు. ఎన్ని అవాంతరాలు ఎదురైనా ఎస్ఎల్‌బీసీ టన్నెల్ పనులు పూర్తి చేసి తీరుతామని అన్నారు. ప్రాజెక్టు మంజూరు చేసినప్పుడు టన్నెల్ పనుల అంచనా విలువ రూ.1,968 కోట్లు అని, 2 దశాబ్దాలుగా సాగుతున్న టన్నెల్ పనుల్లో ఎన్నో అవాంతరాలు ఎదురయ్యాయని గుర్తు చేశారు.కాంగ్రెస్ ప్రభుత్వానికి మంచి పేరు వస్తుందనే దురుద్దేశం : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడే నాటికి 30 కిలోమీటర్ల టన్నెల్ నిర్మాణం పూర్తయిందని తెలిపారు. కేసీఆర్ ప్రభుత్వం పది సంవత్సరాల్లో మిగతా 10 కి.మీ టన్నెల్ పూర్తి చేయలేదని అన్నారు. పెద్దగా కమీషన్లు రావని ఈ ప్రాజెక్టును పక్కకు పెట్టారని, ఏపీలో జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వం పోతిరెడ్డిపాడును విస్తరిస్తుంటే కేసీఆర్ చూస్తూ ఊరుకున్నారని ఆరోపించారు.రూ.2 వేల కోట్లు ఖర్చు చేసి ఉంటే ఉమ్మడి నల్గొండ జిల్లాకు నీరు అందేదని అన్నారు. ఈ ప్రాజెక్టు పూర్తైతే కాంగ్రెస్ ప్రభుత్వానికి మంచి పేరు వస్తుందనే దురుద్దేశంతో పట్టించుకోలేదని, కృష్ణా నది మీద చేపట్టిన అన్ని ప్రాజెక్టులను కేసీఆర్ నిర్లక్ష్యం చేశారని ఆరోపించారు. ఈ ప్రాజెక్టు పూర్తి కాకపోతే మహబూబ్‌నగర్, నల్గొండ జిల్లాలకు తీవ్ర నష్టం కలుగుతుందని అన్నారు. ఆర్మీలో నిపుణులైన అధికారులను డిప్యుటేషన్‌పై తీసుకువచ్చామని సీఎం వివరించారు.

**కేసీఆర్ ప్రాజెక్టులు పూర్తి చేయలేదు**

గత పది సంవత్సరాల్లో సాగునీటి ప్రాజెక్టు కాంట్రాక్టర్లకు కేసీఆర్ ప్రభుత్వం రూ.1.86 లక్షల కోట్లు చెల్లించిందని రేవంత్ రెడ్డి తెలిపారు. ఆ మొత్తంలో కాళేశ్వరం కాంట్రాక్టర్లకే రూ.1.06 లక్షల కోట్లు చెల్లించారని, గత పది సంవత్సరాల్లో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కృష్ణా నదిపై ఎన్నో ప్రాజెక్టులు చేపట్టి పూర్తి చేసిందని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో మాత్రం కేసీఆర్ ప్రభుత్వం కృష్ణా నదిపై ప్రాజెక్టులు పూర్తి చేయలేదని వివరించారు.


### ప్రైవేటు ఆలయాల్లో పర్యవేక్షణ కరవు
2లో..

### ప్రతి 100 మంది ఓటర్లకో నేత
3లో..
జూబ్లీహిల్స్ ఉపఎన్నికపై కాంగ్రెస్ నిర్ణయాలు

### చేవెళ్ల ప్రమాదం.. ముగ్గురు అక్కాచెల్లెళ్లు స్పాట్‌లోనే
2లో..

## హిందుజా గ్రూప్ రూ.20 వేల కోట్ల పెట్టుబడులు

- కంపెనీ ప్రతినిధులతో సీఎం భేటీ



**టీ మీడియా,నవంబర్3, అమరావతి బ్యూరో:**
హిందుజా గ్రూప్ భారత ఛైర్మన్ అశోక్ హిందుజా, యూరప్?లోని హిందుజా గ్రూప్ ఛైర్మన్ ప్రకాశ్ హిందుజా, హిందుజా రెన్యువబుల్స్ ఫౌండర్ శోమ్ హిందుజాలతో లండన్?లో ముఖ్యమంత్రి చంద్రబాబు సమావేశమయ్యారు. ఏపీలో ఉన్న పెట్టుబడుల అవకాశాలను ముఖ్యమంత్రి వారికి వివరించారు. హిందూజా గ్రూప్?తో ఏపీ ప్రభుత్వ ఒప్పందం చేసుకుంది. దశలవారీగా ఏపీలో రూ. 20 వేల కోట్ల పెట్టుబడి పెట్టాలని హిందూజా గ్రూప్ నిర్ణయించుకుంది.విశాఖలో ఉన్న హిందుజా పవర్ ప్లాంట్ సామర్థ్యాన్ని మరో 1,600 మెగావాట్ల ఉత్పత్తికి పెంచేందుకు ఒప్పందం చేసుకుంది. రాయలసీమలో సౌర, పవన విద్యుత్ ఉత్పత్తి యూనిట్?లను ఏర్పాటు చేసే అంశంపై ఒప్పందం చేసుకుందని అధికారులు తెలిపారు. కృష్ణా జిల్లా మల్లవల్లిలో ఎలక్ట్రిక్ బస్సులు, తేలికపాటి వాహనాల తయారీ ప్లాంట్ ఏర్పాటు చేయనుంది. రాష్ట్ర వ్యాప్తంగా ఎలక్ట్రిక్ ఛార్జింగ్ స్టేషన్ల నెట్?వర్క్? ఏర్పాటు అంశంపై అవగాహనా ఒప్పందం కుదిరింది. ఏపీలో గ్రీన్ ట్రాన్స్ పోర్ట్ ఎకో సిస్టంను అభివృద్ధి చేసేలా హిందూజా గ్రూప్ సహకరించనుంది. ఏపీకి పెట్టుబడులు

మిగతా 3లో..

## జూబ్లీహిల్స్‌లో నువ్వానేనా

**తలపడుతున్న మూడు పార్టీలు**



**టీ మీడియా , నవంబర్ 3, హైదరాబాద్ బ్యూరో :**
జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో గెలుపు మరెన్నో మలుపులకు మూలం కావొచ్చని భావిస్తున్న ప్రధాన పార్టీలు సర్వశక్తులూ ఒడ్డుతున్నాయి. విజయాన్ని దక్కించుకునేందుకు ఉన్న ఏ అవకాశాన్నీ జారవిడుచుకోకూడదని వ్యూహ ప్రతి వ్యూహాలతో ముందుకు సాగుతున్నాయి. నియోజవర్గంలో నాలుగు లక్షల మంది ఓటర్లున్నా అందులో 50 శాతం మందే అభ్యర్థుల తలరాతలు మార్చవచ్చని నేతలు విశ్వసిస్తున్నాయి. 2009లో 52.76 శాతం, 2014లో 50.18 శాతం, 2018లో 45.59 శాతం, 2023లో 47.49 శాతం ఓట్లు పోలవడమే తాము ఇలా విశ్లేశించడానికి కారణమని చెబుతున్నారు. అంటే మొత్తం ఓట్లలో 30 శాతం ఓట్లు తెచ్చుకున్న అభ్యర్థికి గెలుపు నల్లేరుపై నడకే. 7 డివిజన్లు ఉన్న హిల్స్?ను గుప్పెట పట్టేందుకు పార్టీలు బలగాలను మోహరించాయి. ఏ ఓటరు ఎక్కడున్నారు. ప్రత్యర్థి ప్రాంతాలు ఏవి ఏ సంఘాన్ని మచ్చిక చేసుకుంటే ఓట్లు మళ్లుతాయనే వ్యూహాలు ఇక్కడ గంట గంటకూ పదును తేలుతున్నాయి.

**ఎన్నికల కోసం శ్రమిస్తున్న పార్టీల అభ్యర్థులు**

ఈ నెల 11న జరిగే ఉప ఎన్నికలో సిట్టింగ్?? స్థానాన్ని నిలబెట్టుకునేందుకు భారత రాష్ట్ర సమితి నుంచి మాగంటి సునీత గోపినాథ్?, అధికార కాంగ్రెస్? నుంచి నవీన్? యాదవ్?, బీజేపీ నుంచి లంకల దీపక్?రెడ్డి బరిలోకి దిగగా ఆయా పార్టీలు అభ్యర్థుల విజయం కోసం అహోరాత్రులు శ్రమిస్తున్నారు. కాంగ్రెస్? నుంచి సీఎం రేవంత్?రెడ్డి, మంత్రులు ప్రచారం చేస్తుండగా, బీఆర్?ఎస్? నుంచి కేటీఆర్?, హరీశ్?రావు ఇతర నేతలు, బీజేపీ నుంచి కేంద్ర

మిగతా 3లో..

# ప్రైవేటు ఆలయాల్లో పర్యవేక్షణ కరవు

- ఘటన జరిగినప్పుడే హడావుడి

**టీ మీడియా , నవంబర్ 3 , అమరావతి :**

ఏపీలో ప్రైవేటు వ్యక్తులు, సంస్థల నిర్వహణలో పెద్ద సంఖ్యలో ఆలయాలు ఉన్నప్పటికీ వాటిపై దేవాదాయ శాఖ అజమాయిషీ ఏ మాత్రం ఉండటం లేదు. ప్రత్యేక పర్వదినాలు, పూజల సమయంలో భక్తుల రద్దీ ఎక్కువగా ఉంటుందనే సమాచారం నిర్వాహకులు అధికారులకు తెలపడం లేదు. ఆయా రోజుల్లో అక్కడ ఏం జరుగుతోందనేది పర్యవేక్షించాల్సిన దేవాదాయశాఖ పట్టనట్లు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోంది. కాశీబుగ్గ తరహా ఘటనలు ఏదైనా చోటుచేసుకున్నప్పుడు మాత్రమే ఆ శాఖ కొంత హడావిడి చేస్తోంది. ఆ తర్వాత మళ్లీ పట్టించుకోవడంలేదు.ఏపీలో దేవాదాయశాఖ పరిధిలోని ఆలయాలు, చౌల్ట్రీలు, మఠాలు కలిపి మొత్తంగా 27,103 ఉన్నాయి. ప్రైవేటు ఆలయాలు ఎన్ని ఉన్నాయో దేవాదాయ శాఖకూ తెలియకపోవడం గమనార్హం. శాఖ పరిధిలో ఉన్న వాటిపై వివిధ స్థాయిల అధికారులు, ఆలయాల ఈఓల పర్యవేక్షణ, నియంత్రణ ఉంటుంది. ప్రైవేటు ఆలయాల్లో ఇటువంటివేమీ ఉండవు. ఇలా అధికారుల నియంత్రణ లేనివి రాష్ట్రంలో వేల సంఖ్యలో ఉన్నాయి. పైగా ఆయా ఆలయాలకు ప్రత్యేక పర్వదినాల సమయంలో పెద్దసంఖ్యలో భక్తులు వస్తుంటారు. వారికోసం క్యూలైన్లు, బారికేడ్లు, విశ్రాంతి గదులు, తాగునీటి సదుపాయం కల్పించాలి. ఏర్పాట్లపై అధికారులకు అవగాహన ఉంటుంది. భక్తుల నియంత్రణకు పోలీసులూ అవసరం. ఇవేవీ తెలియని నిర్వాహకులు దేవాదాయ, పోలీసు, రెవెన్యూ శాఖలకూ సమాచారం ఇవ్వడం లేదు.

**అధికారుల అప్రమత్తత అవసరం**

ఏదైనా ప్రైవేటు ఆలయం గురించి పెద్ద ఎత్తున్న ప్రచారం జరిగినప్పుడు భారీ సంఖ్యలో భక్తులు వస్తారనేది అధికారులకు అవగాహన ఉంటుంది. అటువంటి సమయంలో అప్రమత్తం కావాలి. నిర్వాహకులు సమాచారం ఇవ్వకపోయినా దేవాదాయ శాఖ అధికారులే జోక్యం చేసుకొని, ఏర్పాట్లు పర్యవేక్షించాలి. దేవాదాయశాఖ పరిధిలో ఉండే ఆలయాలు, సంస్థల నిర్వహణ, అధికారుల విధులు తదితరాలపై 1987లో అమల్లోకి వచ్చిన చట్టం 30లో నిబంధనలు ఉన్నాయి. ప్రైవేటు ఆలయంలో ప్రజలు దానధర్మాలుగా ఇచ్చిన సొమ్ము దుర్వినియోగం జరిగిందనే ఫిర్యాదులు వస్తే మాత్రం దేవాదాయశాఖ అధికారులు జోక్యం చేసుకొని విచారణ చేపట్టవచ్చు. అలాంటప్పుడు



ఏర్పాట్లపై ఎందుకు దృష్టిపెట్టడం లేదని భక్తులు ప్రశ్నిస్తున్నారు.ప్రైవేటు వ్యక్తులు, సంస్థల ఆధీనంలోని ఆలయాలు సైతం దేవాదాయశాఖలో రిజిస్టర్ చేయించుకోవాలనే నిబంధన తీసుకురావాలి. దీనివల్ల నిర్వాహకులు, అధికారులు సంయుక్తంగా ఏర్పాట్లు చేసే అవకాశం ఉంటుంది. ఆ ఆలయ పరిధిలో ఏం జరుగుతోంది? ఏటా పెరుగుతున్న భక్తుల సంఖ్యపై అవగాహన ఉంటుంది. అప్పుడు తగిన చర్యలకు వీలవుతుంది.

**తొక్కిసలాటల నుంచి బయటపడాలంటే**

ఐపీఎల్ ట్రోఫీ గెలిచిన తర్వాత ఆర్సీబీ విజయోత్సవంలో బెంగళూరులో తొక్కిసలాట, తమిళనాడులోని కరూర్‌లో టీవీకే పార్టీ అధినేత విజయ్ రోడ్‌షోలో జరిగిన తొక్కిసలాట ఇవన్నీ ఇటీవల దేశవ్యాప్తంగా సంచలనమయ్యాయి. తాజాగా శ్రీకాకుళం జిల్లా కాశీబుగ్గలో జరిగిన ఘటన మరోసారి ఉలిక్కిపడేలా చేసింది. తొక్కిసలాట జరిగినప్పుడు ప్రాణనష్టం ఎక్కువగా ఉండటానికి పలు కారణాలున్నాయి. కొన్ని జాగ్రత్తలు తీసుకుంటే ఈ ప్రమాదాల నుంచి బయటపడొచ్చని నిపుణులు చెబుతున్నారు.

**ముఖ్య కారణాలు**

భారీ ర్యాలీలు, రాజకీయ యాత్రలు, సమావేశాలు, సినిమా థియేటర్ల వద్ద తొక్కిసలాటలు జరుగుతుంటాయి. ఆలయాల్లో ప్రత్యేక సందర్భాల్లోనూ ఇలాంటి ఘటనలు చోటుచేసుకుంటున్నాయి. రద్దీలో ఆందోళనకు గురైన భక్తులు హడావుడి చేసినప్పుడు, వదంతులు వ్యాపించి భక్తులు పరిగెత్తేటప్పుడు జరిగే తొక్కిసలాటలు ప్రాణాలు తీస్తున్నాయి. కొన్నిసార్లు వాతావరణ పరిస్థితుల వల్ల ఆక్సిజన్ తక్కువగా ఉండటం, ఉక్కపోతతోనూ ప్రాణనష్టాలు జరుగుతాయి.

**రద్దీల్లో జాగ్రత్తలు తప్పనిసరి**

రద్దీ ఎక్కువగా ఉన్న ప్రాంతాలకు వెళ్లేటప్పుడు వదులుగా ఉండే దుస్తులు ధరించాలి. ముందుగా ప్రవేశ, తిరిగి వెళ్లే మార్గాలు, ఎమర్జెన్సీ గేట్లు ఎక్కడున్నాయో గుర్తుపెట్టుకోవాలి. గుంపులు ఉన్నచోట జనాల మధ్యలో కాకుండా, చివరకు ఉండేలా చూసుకోవాలి. రద్దీగా ఉన్న క్యూలైన్లలో వెళ్లాల్సి వచ్చినప్పుడు బరువైన బ్యాగులు, హ్యాండ్‌బ్యాగ్‌లు మోసుకెళ్లొద్దు. చిన్నపాటి బ్యాటరీ ఫ్యాన్లు, లేదా విసన కర్ర, పేపరు వంటివి చేతుల్లో ఉంటే క్యూలో ఉక్కపోత నుంచి కాస్త ఉపశమనం ఇస్తాయి.భయపడితే ఆందోళనతో నియంత్రణ కోల్పోతాం. జనాలకు వ్యతిరేక దిశలో వెళ్లే ప్రయత్నం చేయకూడదు. చేతులను ఛాతీ ముందు అడ్డుగా పెట్టుకుని గుండెకు ఒత్తిడి తగలకుండా కాపాడుకోవాలి. తొక్కిసలాట సమయంలో కింద పడకుండా చూసుకోవాలి. అదే ముఖ్యం. పడిపోతే తలకు చేతులు అడ్డుపెట్టుకుని, మోకాళ్లు వంచి శరీరాన్ని గుండ్రంగా చుట్టుకోవాలి. గోడలు, రెయిలింగ్, ఫెన్సింగ్‌ల దగ్గరికి వెళ్లకూడదు. అక్కడ తోపులాటకు ఒత్తిడి ఎక్కువగా ఉంటుంది.అస్ఫిక్సియాతో శ్వాస అందకపోతే గుండెపై ఒత్తి సీపీఆర్ చేయాలి. గాయాలు తగిలితే శుభ్రమైన వస్త్రంతో రక్తస్రావం ఆపాలి. మూర్ఛ, అస్వస్థత ఉంటే అలాంటి వారిని ఒక పక్కకు తిప్పి (రికవరీ పొజిషన్)లో ఉంచితే శ్వాస సులభంగా తీసుకుంటారు. గాలి తగిలే ప్రదేశంలో ఇది చెయ్యాలి. ఎముకలు విరిగినట్లు అనిపిస్తే కదల్చకుండా అదే స్థితిలో ఆసుపత్రికి తరలించాలి.

**మరణాలకు ప్రధాన కారణాలు**

తొక్కిసలాటల్లో ఎక్కువమంది చనిపోవడానికి ప్రధాన కారణం అస్ఫిక్సియానే. అంటే ఊపిరి ఆడకుండా ఉక్కిరిబిక్కిరి అయినప్పుడు తలెత్తే పరిస్థితి ఇది. శరీరంపై తీవ్రమైన ఒత్తిడి పడి శ్వాస అందకపోతే కాసేపట్లోనే ప్రాణాలు కోల్పోతారు. కదలడానికి వీల్లేకుండా ఒత్తిడికి గురైనప్పుడు శ్వాసకు సంబంధించిన డయాఫ్రమ్ అనే కండరంపై ఒత్తిడి పడి ఊపిరితిత్తుల్లోకి ఆక్సిజన్ వెళ్లదు. అప్పుడే అస్ఫిక్సియాకి గురై కార్బన్ డయాక్సైడ్ పెరిగిపోయి ఒక్కసారిగా బ్రెయిన్ డెడ్ అవుతుంది. పురుషులతో పోల్చితే అస్ఫిక్సియా పరిస్థితి మహిళల్లో ఎక్కువగా ఉంటుంది.

# తల్లి మృతి.. తండ్రికి తీవ్రగాయాలు

- క్షేమంగా ముగ్గురు పిల్లలు

**టీ మీడియా , నవంబర్ 3 , చేవెళ్ల:**

రంగారెడ్డి జిల్లా చేవెళ్ల సమీపంలో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. చేవెళ్లలోని మీర్జాపూర్ శివారులో ఆర్టీసీ బస్సును కంకర లోడుతో వెళ్తున్న టిప్పర్ ఢీకొట్టి. అనంతరం బస్సుపై పడిపోయింది. దీంతో 21 మంది మరణించారు. పలువురు తీవ్రంగా గాయపడ్డారు. ఈ ప్రమాదంలో తల్లి మరణించగా, తండ్రీ తీవ్రంగా గాయపడ్డారు. వారి ముగ్గురు పిల్లలు క్షేమంగా బయటపడ్డారు. ప్రమాదం తర్వాత సహాయక చర్యలు చేపట్టిన పోలీసులు వారిని బస్సులో నుంచి బయటకు తీశారు. తల్లి దండ్రుల కోసం ఏడుస్తూ బిక్కుబిక్కుమంటూ ప్రమాద స్థలిలో కూర్చుండిపోయారు.తాండూరు డిపోకు చెందిన ఆర్టీసీ బస్సు.. తాండూరు నుంచి హైదరాబాద్ వెళ్తున్నది. ఈ క్రమంలో చేవెళ్ల మండలం మీర్జాపూర్ సమీపంలో వేగంగా దూసుకొచ్చిన టిప్పర్ అదుపుతప్పి ఎదురుగా వస్తున్న ఆర్టీసీ బస్సును ఢీకొట్టింది. అనంతరం బస్సుపై పడిపోయింది. దీంతో అందులో ఉన్న కంకర మొత్తం బస్సులో పడిపోయింది. దీంతో ప్రయాణికులు కంకర కింద చిక్కుకుపోయారు. బస్సు డ్రైవర్‌తోపాటు అతనితో వెనక ఉన్న సీట్లలో ప్రయాణికులు మృతిచెందినట్లు తెలుస్తున్నది. మృతుల్లో 10 నెలల



చిన్నారి కూడా ఉన్నది. కంకర కింద చిక్కుకుని బయటకు రాలేక పలువురు ప్రయాణికులు నకరయాతన అనుభవించారు. కాగా, బస్సు కండక్టర్ రాధ ప్రమాదం నుంచి బయటపడ్డారు.మరోవైపు సహాయక చర్యల్లో నిమగ్నమైన చేవెళ్ల సీఐ గాయపడ్డారు. బస్సులో నుంచి ప్రయాణికులను బయటకు తీసుకొచ్చేందుకు మూడు జేసీబీలతో పోలీసులు సహాయక చర్యలు చేపట్టారు. ఈ క్రమంలో సీఐ శ్రీధర్ కాళ్ల మీద నుంచి ఓ జేసీబీ వెళ్లింది. దీంతో ఆయన తీవ్రంగా గాయపడ్డారు. చికిత్స నిమిత్తం చేవెళ్ల ప్రభుత్వ దవాఖానకు తరలించారు.

# వికారాబాద్ జిల్లాలో దారుణం

- ముగ్గురిని నరికి చంపిన వ్యక్తి

**టీ మీడియా , నవంబర్ 3 , వికారాబాద్ :**

కుటుంబ కలహాలకు నాలుగు నిండు ప్రాణాలను బలయ్యాయి. వికారాబాద్ జిల్లా కుల్కచర్లలో జరిగిన ఈ దారుణ ఘటన స్థానికంగా తీవ్ర కలకలం సృష్టించింది. తీవ్రమైన కుటుంబ తగాదాల నేపథ్యంలో ఓ వ్యక్తి కత్తితో భార్య, కుమార్తెతో సహా ఇంటికి వచ్చిన వదినను అతి కిరాతకంగా హత్య చేసి, ఆ తర్వాత ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు.

**దాడి నుంచి తప్పించుకొని స్థానికులకు సమాచారం**

వికారాబాద్ జిల్లా కుల్కచర్లకు చెందిన యాదయ్య, అతని భార్య అలివేలు మధ్య గత కొన్ని రోజులుగా గోడవలు జరుగుతున్నట్లు పోలీసుల ప్రాథమిక విచారణలో వెల్లడైంది. ఈ సమస్య పరిష్కారం కోసం గత మూడు రోజులుగా గ్రామంలో పెద్దల సమక్షంలో పంచాయతీ కూడా



జరుగుతున్నట్లు సమాచారం. గొడవలు తీవ్రం కావడంతో శనివారం అర్ధరాత్రి ఇంట్లో ఉన్న కత్తి తీసుకొని నిద్రిస్తున్న భార్య అలివేలు, చిన్న కుమార్తె శ్రావణితో పాటు వదిన హన్మమ్మపై దాడి చేసి చంపేశాడు. పెద్ద కుమార్తె అపర్ణ ఈ దాడి నుంచి తప్పించుకొని స్థానికులకు సమాచారం ఇచ్చింది.

**కుటుంబ కలహాలే కారణం**

అపర్ణ సమాచారంతో స్థానికులు వచ్చి చూసే సరికి యాదయ్య ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. ఇంట్లో నాలుగు మృతదేహాలను గుర్తించిన స్థానికులు వెంటనే డయల్ 100కు ఫోన్ చేసి సమాచారం ఇచ్చారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసుకున్న కుల్కచర్ల పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకొని మృతదేహాలను శవపరీక్ష నిమిత్తం ఆసుపత్రికి తరలించారు. గాయపడ్డ అపర్ణను ఆసుపత్రికి తరలించి చికిత్స అందించారు. కుటుంబ కలహాలే ఘటనకుకారణ మనిపోలీసులు భావిస్తున్నారు. తెల్లవారుజామున డయల్? 100కు కాల్? రావడం జరిగింది. స్పందించి వెంటనే లొకేషన్?కు వెళ్లి చూస్తే యాదయ్య అనే వ్యక్తి తన భార్యను, చిన్న కుమార్తెను, వదినను కత్తితో హత్య చేశాడు. తన పెద్ద కూతురును చంపడానికి ప్రయత్నం చేస్తే ఆమె పారిపోయి తప్పించుకుంది. ఆ తర్వాత నిందితుడు ఉరి వేసుకుని చనిపోయాడు. దీనిపై విచారణ చేస్తున్నాం"– శ్రీనివాస్, పరిగి డీఎస్పీ.

## తెలుగు రాష్ట్రాల్లో ఫేక్ కరెన్సీ

- మదనపల్లె కేంద్రంగా వ్యవహారం

**టీ మీడియా , నవంబర్ 3 , అన్నమయ్య జిల్లా :**



మదనపల్లె కేంద్రంగా ఫేక్ కరెన్సీ వ్యవహారం గుట్టురట్టు కాగా.. తాజాగా కామారెడ్డి జిల్లాలో దొంగనోట్లు కలకలం రేపుతున్నాయి. నకిలీ నోట్లతో ఆందోళన చెందుతున్నారు స్థానిక ప్రజలు. దీంతో అప్రమత్తమైన పోలీసులు పలువురిని అరెస్ట్ చేసి, అన్ని కోణాల్లో ఎంక్వైరీ చేస్తున్నారు.అక్టోబర్ నెల మంచిర్యాల జిల్లా హాజీపూర్ మండలం గుడిపేటలో నకిలీ నోట్లు దుమారం రేపాయి. ఇప్పుడు తాజాగా కామారెడ్డి జిల్లాలోను సేమ్ సీన్ రిపీట్ అయింది. జిల్లాలో నకిలీ నోట్ల అలజడి సృష్టిస్తున్నాయి. జుక్కల్ నియోజకవర్గంలోని పలు మండలాలలో నకిలీ నోట్లు చలామణి చేసేందుకు పలువురు వ్యక్తులు యత్నించినట్లు పోలీసులు ప్రాథమికంగా గుర్తించారు.జుక్కల్ నియోజకవర్గంలో అప్పు తీసుకున్న ఓ వ్యక్తి దొంగ నోట్లు ఇచ్చాడని సంగారెడ్డి జిల్లాకు చెందిన సదరు వ్యక్తి పోలీసులకు ఫిర్యాదు చేశాడు. దీంతో విచారణ చేపట్టిన పోలీసులు పెద్ద కొడప్ గల్ మండలం, మద్నూర్ మండలంలోని అంతాపూర్, జుక్కల్ లోని వజ్రకండికి చెందిన ఐదుగురు వ్యక్తులను అదుపులోకి తీసుకుని విచారిస్తున్నారు. ఈక్రమంలో నిందితుల నుంచి భారీ మొత్తంలో నకిలీ నోట్లను స్వాధీనం చేసుకున్నారు పోలీసులు.ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. దొంగ నోట్లును మహారాష్ట్ర నుంచి సరఫరా చేసినట్లుగా ప్రాథమికంగా పోలీసులు నిర్థారించారు. ఇంకా ఎక్కడెక్కడ చలామణి చేశారనే దానిపై ఎంక్వైరీ చేస్తున్నారు. దొంగనోట్ల విషయంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు పోలీసులు. ఎలాంటి అనుమానం వచ్చినా.. వెంటనే పోలీసులకు సమచారం ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. దొంగ నోట్లు కామారెడ్డి జిల్లాలలో పెద్ద మొత్తంలో చేలామణి కావడంతో జిల్లా ప్రజలు ఆందోళన చెందుతున్నారు. గతంలో కూడా జిల్లా కేంద్రంతో పాటు బాన్సువాడ, గాంధారి మండలాల్లో దొంగ నోట్లు చలామణి అయ్యాయి.

## దంపతులపైకి దూసుకెళ్లిన వాహనం

- అక్కడికక్కడే మృతి

**టీ మీడియా , నవంబర్ 3 ,వరంగల్:**



జాతీయ రహదారిపై ఓ కారు బీభత్సం సృష్టించింది. అతివేగంతో అదుపుతప్పి రోడ్డు పక్కన నిలబడి ఉన్న దంపతులపైకి దూసుకెళ్లడంతో వారు అక్కడికక్కడే మృతి చెందారు. కారులో ఉన్న ముగ్గురు యువకులకు తీవ్ర గాయాలయ్యాయి. యాదాద్రి భువనగిరి జిల్లా బీబీనగర్‌లో ఆదివారం ఈ ఘటన జరిగింది. మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లా బోడ్డుప్పల్‌లో నివాసం ఉంటున్న గర్దాసు ప్రశాంత్ (32), ప్రసూన దంపతులు ఆదివారం వరంగల్ జిల్లా పాలకుర్తిలో ఉన్న తమ బంధువుల ఇంటికి ద్విచక్ర వాహనంపై బయలుదేరారు. మార్గమధ్యలో బీబీనగర్ పెద్దచెరువు సమీపంలోకి రాగానే ప్రశాంత్‌కు ఫోన్ రావడంతో రోడ్డు పక్కన వాహనాన్ని ఆపి ఫోన్ మాట్లాడుతున్నాడు. అదే సమయంలో హైదరాబాద్ వైపు నుంచి అతివేగంగా వచ్చిన ఓ కారు అదుపు తప్పి దంపతులను ఢీకొట్టింది. ప్రశాంత్ రోడ్డుపై 20 అడుగుల దూరంలో ఎగిరిపడి మృతి చెందగా ప్రసూన పక్కనే ఉన్న చెరువు అలుగు ప్రదేశంలో పడి ప్రాణాలు విడిచింది. కారు చెట్టుకు ఢీకొని ఎడమ వైపున సర్వీస్ రోడ్డుపై పడింది. కారు నడుపుతున్న షణ్ముక్ తలకు తీవ్ర గాయాలు కాగా, అతని పరిస్థితి విషమంగా ఉంది. కారులో ఉన్న భార్గవ్, సాయిరిత్‌కు తీవ్ర గాయాలయ్యాయి. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని మృతదేహాలను భువనగిరి ఏరియా ఆస్పత్రికి తరలించారు. తీవ్రంగా గాయపడిన ముగ్గురు యువకులను హైదరాబాద్‌లోని ఓ ప్రైవేటు ఆసుపత్రికి పంపించారు.

### కారును అద్దెకు తీసుకుని ..


హైదరాబాద్‌లోని ఎన్టీఆర్‌నగర్‌కు చెందిన తంగెళ్లపల్లి షణ్ముక్, చైతన్యపురికి చెందిన భార్గవ్, వరంగల్ పద్మానగర్‌కు చెందిన సాయిరిత్ హైదరాబాద్‌లోని ఓ కళాశాలలో ఇంజనీరింగ్ మొదటి సంవత్సరం చదువుతున్నారు. యాదగిరిగుట్ట లక్ష్మీనృసింహుడిని దర్శించుకునేందుకు ఎల్బీనగర్‌లో కారును అద్దెకు తీసుకుని బయలుదేరిన ముగ్గురు బీబీనగర్ వద్ద ప్రమాదానికి కారణమై తీవ్రంగా గాయపడ్డారు.

# చేవెళ్ల ప్రమాదం..

## ముగ్గురు అక్కాచెల్లెళ్లు స్పాట్‌లోనే

**టీ మీడియా , నవంబర్ 3 ,రంగారెడ్డి:**

చేవెళ్ల బస్సు ప్రమాదం ఎన్నో కుటుంబాల్లో తీవ్ర విషాదాన్ని నింపింది. ఉదయాన్నే ఉద్యోగాలు, చదువులు, ఇతర పనుల నిమిత్తం బస్సు ఎక్కిన వారికి అదే చివరి ప్రయాణం అయ్యింది. ఏం జరిగిందో తెలిసే లోపే అనేక మంది ప్రాణాలను కోల్పోయారు. చేవెళ్ల బస్సు ప్రమాద ఘటనలో ఇప్పటి వరకు 19 మంది మృత్యువాతపడ్డారు. ఇదిలా ఉండగా.. బస్సు ప్రమాద ఘటన ఓ కుటుంబంలో పెను విషాదాన్ని నింపింది. ఒకే కుటుంబానికి చెందిన ముగ్గురు అక్కా చెల్లెళ్లు ఈ దుర్ఘటనలో మృతి




చెందారు.సోమవారం ఉదయం ముగ్గురు అక్కా చెల్లెళ్లను కన్న తండ్రి స్వయంగా బస్టాప్‌లో దింపి వెళ్లాడు. తండ్రికి చిరునవ్వుతో బాయ్ చెప్పిన ఆ సోదరీమణులకు అదే ఆఖరి ప్రయాణం అని తెలీదు. ఎంతో సంతోషంగా బస్సు ఎక్కి ప్రయాణం సాగించారు. కానీ అంతలోనే బస్సు ఘోర ప్రమాదానికి గురైంది. ఈ ప్రమాదంలో ముగ్గురు అక్కాచెల్లెళ్లు స్పాట్‌లో మృతి చెందారు. విషయం తెలిసిన వెంటనే తల్లిదండ్రులు అక్కడకు చేరుకుని తమ బిడ్డల కోసం ఆరా తీయగా.. వారు చనిపోయినట్లు తెలియడంతో గుండెలవిసేలా రోదిస్తున్నారు.మృతులు సాయిప్రియ, తనుషా, నందినిగా గుర్తించారు. ఈ ముగ్గురు కూడా హైదరాబాద్‌లోని కాలేజీల్లో బీటెక్ మూడు, బీటెక్ రెండవ, మొదటి సంవత్సరం చదువుతున్నారు. వీరి తండ్రి డ్రైవర్. గత నెలలోనే పెద్ద కుమార్తె వివాహం జరిపించాడు. ఎంతో సంతోషంగా ఉన్న సమయంలో మిగిలిన ముగ్గురు బిడ్డలు ఇలా రోడ్డు ప్రమాదంలో మృతి చెందడంతో తండ్రి కన్నీరుమున్నీరుగా విలపిస్తున్నాడు. 'మా పిల్లల్ని మాకు తిరిగి ఇప్పించండి' అంటూ ఆ తల్లిదండ్రులు రోదిస్తున్న తీరు అక్కడి వారిని కంటతడి పెట్టిస్తోంది.

# ప్రజావాణి దరఖాస్తుల పరిష్కారం

- జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్

**టీ మీడియా నవంబర్ 3, మెదక్ జిల్లా ప్రతినిధి:**



ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణి దరఖాస్తులను తక్షణమే, క్షేత్రస్థాయి లో పరిశీలించి, వెంటనే పరిష్కరించలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అధికారులను ఆదేశించారు. జిల్లా కలెక్టర్ కార్యాలయంలో సోమవారం జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజల నుంచి 77 దరఖాస్తులను తీసుకోవడం జరిగిందన్నారు. అందులో భూభారతి 36, ఇందిరమ్మ ఇండ్లు 7, పెన్షన్లు 7, ఇతర 27 దరఖాస్తులను ప్రజల నుంచి జిల్లా కలెక్టర్ రాహుల రాజ్ స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణి దరఖాస్తుల పరిష్కారంలో అధికారులు బాధ్యత తీసుకుని ఫిర్యాదులపై చర్యలు తీసుకోవాలని, పెండింగ్ లో పెట్టకుండా ప్రతీ దరఖాస్తుకు సరైన సమాధానం ఇవ్వాలని సూచించారు. వేర్వేరు ప్రాంతాల్లో ప్రజల సమస్యలు, భూ, పించన్ల, విద్య, వైద్యం వంటివి సమగ్రమైన పరిష్కారం కోసం ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు. సమస్యలు పరిష్కరించలేనప్పుడు కారణాలు, నియమాలు వివరాలతో అర్జీదారులకు తెలియజేయాలన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ నగేష్, జెడ్పి సీఈఓ ఎల్లయ్య, డిఆర్డిఏ పిడి శ్రీనివాసరావు, డిఆర్ఓ భుజంగరావు, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# అవినీతిని ఉపేక్షించేది లేదు

- జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్

**టీ మీడియా ,నవంబర్ 3, మెదక్ జిల్లా ప్రతినిధి:**




సోమవారం స్థానిక కలెక్టర్ కార్యాలయంలో నీ సమావేశ మందిరంలో జిల్లా అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ ఎవరైనా అధికారులు,లేదా వాళ్ల సిబ్బంది అవినీతి మరకలను అంటించుకుంటే సహించేది లేదని, అధికారులకు అవినీతి ఆలోచన ఉంటే విరమింప చేసుకోవాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ జిల్లా అధికారులను తీవ్రంగా హెచ్చరించారు. ప్రజల వద్ద నుంచి డబ్బులను తీసుకోవడం చాలా ప్రమాదం అన్నారు. అవినీతి అనేది అతిపెద్ద నేరమన్నారు.అవినీతి అనేది ఒక సర్కిల్ లాగా రోజువారీగా తిరుగుతుందని దానిని అంతమొందించకపోతే అది అందరిని ప్రభావితం చేస్తుందన్నారు. జిల్లాలోనీ అన్ని శాఖలపై తాను ప్రత్యేక దృష్టి సారించాననని, ఎవరైనా ప్రజల నుంచి డబ్బులు వసూలు చేసిన, ఏలాంటి ఆరోపణలు ఎదుర్కొన్న వారిని ఉపేక్షించేది లేదన్నారు. వ్యక్తులు చేసే అనైతిక పనుల వల్ల వ్యవస్థలపై ప్రజలకు నమ్మకం పోతుందని, ప్రజలకు భరోసాగా నిలువవలసిన బాధ్యత అందరి అధికారులపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ నగేష్, జెడ్పి సీఈఓ ఎల్లయ్య, డి ఆర్ డి ఏ శ్రీనివాసరావు, జిల్లా రెవెన్యూ అధికారి భుజంగారావు, అధికారులు తదితరులు ఉన్నారు.



## కళ్యాణలక్ష్మీ షాది ముబారక్

- సీఎంరిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ

**టీ మీడియా, నవంబర్ 3,టేక్మాల్ ప్రతినిధి:**

మెదక్ జిల్లాలోని టేక్మాల్ టేక్మల్ మండలానికి చెందిన కళ్యాణ లక్ష్మీ ,షాది ముబారక్ మరియు సీ ఎం రిలీఫ్ ఫండ్ లబ్ధిదారులకు రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ గారి ఆదేశాల మేరకు టేక్మల్ మండల తహసీల్దార్ ఆధ్వర్యంలో మండల కేంద్రంలోనీ రైతు వేదికలో లబ్దిదారులకు మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సత్యనారాయణ అధ్యక్షతన పంపిణీ చేయడం జరిగింది. మండల కాంగ్రెస్ అధ్యక్షులు నిమ్మ రమేష్ గారు మాట్లాడుతూ దామోదర్ రాజనర్సింహ గారి సహకారంతో కళ్యాణ లక్ష్మి మరియు సీ ఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు త్వరగా మంజూరు అవుతున్నాయని తెలిపారు. చెక్కులు పొందిన లబ్ధిదారులు మంత్రి గారికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ విష్ణువర్ధన్ రెడ్డి, జిల్లా మైనార్టీ కాంగ్రెస్ అధ్యక్షులు షేక్ మజహర్ డైరెక్టర్లు పులి సత్యం, పాపయ్య, చిన్న మల్లేశం, సంగమేశ్వర్ ఎన్ ఎస్ యు ఐ రాష్ట్ర కార్యదర్శి మహేష్ రెడ్డి, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు సంగమేశ్వర గౌడ్ కాంగ్రెస్ నాయకులు భూమిరెడ్డి ,రామచందర్ ,భిక్షపతి, పులి రవి, రవి బాబు,ఎల్లయ్యా,ఖలీల్, కొట్టి ప్రవీణ్ , వివిధ గ్రామాల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు సంగమేశ్వర్ ,హరి ప్రసాద్, శ్రీకాంత్ ,యూత్ నాయకులు సాయి శేషు గౌడ్, వసీం, తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి 100 మంది ఓటర్లకో నేత

- **జూబ్లీహిల్స్ ఉపఎన్నికపై కాంగ్రెస్ నిర్ణయాలు**

**టీ మీడియా , నవంబర్ 3, హైదరాబాద్ బ్యూరో :**
జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో ప్రతి వంద మంది ఓటర్ల బాధ్యతను ఒక్కో నేతకు అప్పగించాలని కాంగ్రెస్ పార్టీ నిర్ణయించింది. 7 లేదా 8 పోలింగ్ కేంద్రాలకొక రాష్ట్ర నాయకుడిని పర్యవేక్షకుడిగా నియమించాలని సీఎం రేవంత్‌రెడ్డి సూచించారు. ఏఐసీసీ రాష్ట్ర ఇంఛార్జి మీనాక్షి నటరాజన్, పీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్‌గౌడ్, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రులకు సీఎం నివాసంలో విందుతో పాటు అంతర్గత సమావేశం ఏర్పాటు చేశారు.

**ఉపఎన్నిక సమావేశంపై సుదీర్ఘ చర్చలు**
ఎంపీ మల్లు రవి సైతం సమావేశానికి హాజరయ్యారు. ఉపఎన్నికపై ఈ సమావేశంలో సుదీర్ఘంగా చర్చించినట్లు పార్టీ వర్గాలు తెలిపాయి. ఇప్పటివరకు పార్టీ ప్రచారం ఎలా ఉంది. విజన్ల వారీగా నేతల పనితీరు తదితర అంశాలపై సీఎం ఆరాతీశారు. రాష్ట్ర నేతలు ఏయే డివిజన్లలో ప్రచారం చేస్తున్నారు, రోజూ ఎన్ని ఇళ్లకు వెళుతున్నారనే అంశాలపై చర్చించినట్లు సమాచారం. ఎక్కడా ఏమరుపాటు వద్దని సీఎం రేవంత్ స్పష్టం చేసినట్లు తెలిసింది.

**మంత్రులకు సీఎం సూచనలు**
ప్రతి రాష్ట్ర నాయకుడు 20 నుంచి 30 మంది అనుచరులతో కలసి ఇంటింటికి వెళ్లి ఓటు అడగాలని నిర్ణయించినట్లు పార్టీ వర్గాలు తెలిపాయి. రాష్ట్ర సర్కార్ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలను ఇంటింటికి వెళ్లి వివరించాలని మంత్రులకు సీఎం సూచించినట్లు సమాచారం.



గతేడాది కాలంలో ఒక్క జూబ్లీహిల్స్ నియోజకవర్గంలోనే దాదాపు రూ.150 కోట్ల విలువైన అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టినట్లు గణాంకాలతో ముఖ్యమంత్రి వివరించినట్లు తెలుస్తోంది. ఈ నియోజకవర్గంలో బీఆర్?ఎస్? ఎమ్మెల్యే గోపీనాథ్ ఉన్నప్పటికీ ఎలాంటి వివక్ష చూపకుండా ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలను, సంక్షేమ పథకాలను అమలు చేస్తున్న సమాచారాన్ని అట్టడుగు స్థాయి ఓటర్లకు చెప్పాలని నిర్ణయించినట్లు తెలుస్తోంది. ఎమ్మెల్యేలు, ఎంపీలు, మంత్రులకు డివిజన్ల బాధ్యతలతో పాటు, పోలింగ్ కేంద్రాల వారీగా పర్యవేక్షణ బాధ్యతలు అప్పగించాలని నిర్ణయించినట్లు నేతలు తెలిపారు.

**ముఖ్యమంత్రి ప్రచారం**
మంగళవారం నుంచి ముఖ్యమంత్రి మరోమారు ప్రచారం చేయనున్నారని పార్టీ వర్గాలు వివరించాయి. ఈ నెల 9న ప్రచార గడువు ముగిసే వరకూ మంత్రులంతా నగరంలోనే ఉండాలని ప్రతిరోజూ జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో తిరిగి ప్రచారం చేయాలని మీనాక్షి సూచించినట్లు సమాచారం. రాష్ట్రంలో అధికారంలో ఉన్నందున ఉప ఎన్నిక గెలుపు అత్యంత ముఖ్యమని ఏఐసీసీ భావిస్తోందని మీనాక్షి తెలుస్తోంది. ఇప్పటికే నియోజకవర్గ ఇన్‌ఛార్జులుగా ఉన్న మంత్రుల పనితీరుపై ఆరాతీసి మరిన్ని సూచనలు ఇచ్చినట్లు పార్టీ వర్గాలు చెబుతున్నాయి.

**ప్రచారాన్ని పర్యవేక్షించి పీసీసీకి వివరాలు**
ప్రతిపక్షాలకు దీటుగా కాంగ్రెస్ ప్రచారం సాగించేలా ప్రతి నాయకుడు బాధ్యతగా పనిచేసేలా మంత్రులు పర్యవేక్షించాలని నిర్ణయించారు. మంత్రి సీతక్క వ్యక్తిగత కారణాల వల్ల సమావేశానికి గైర్హాజరు కాగా మిగిలిన వారందరూ హాజరై తమ సలహాలు, సూచనలిచ్చినట్లు సమాచారం. పోలింగ్ కేంద్రాల వారీగా పనిచేయాల్సిన ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, కార్పొరేషన్ల ఛైర్మన్లు, ఇతర ముఖ్యనేతలంతా రోజువారీ ప్రచారాన్ని పర్యవేక్షించి పీసీసీకి వివరాలు పంపాలని నిర్ణయించినట్లు సమాచారం. ఎక్కడైనా ప్రచారంలో వెనుకబడితే పీసీసీ సమన్వయం చేయాలని సమావేశంలో నిర్ణయించినట్లు పార్టీ వర్గాలు వివరించాయి. జూబ్లీహిల్స్ ఉపఎన్నిక కోసం జీహెచ్?ఎంసీ మేయర్ గద్వాల విజయలక్ష్మీతో పాటు మరో 11 మంది ఆధ్వర్యంలో కమిటీని మీనాక్షి నటరాజన్ ప్రకటించారు.



## రైతులకు లబ్ధి చేకూరేలా ధాన్యం కొనుగోలు

- **జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్**

**టీ మీడియా నవంబర్ 3,మెదక్ జిల్లా ప్రతినిధి:**
రైతు సంక్షేమం కోసం ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి మద్దతు ధర చెల్లించి వరి ధాన్యం కొనుగోలు చేస్తుందని, అధికారులు రైతులకు లబ్ధి చేకూరేలా నిబంధనల ప్రకారం కొనుగోలు ప్రక్రియ నిర్వహించాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్, అన్నారు. సోమవారం మెదక్ జిల్లా కౌడిపల్లి మండల కేంద్రంలో నాగసానిపల్లి గ్రామంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రైతు సంక్షేమంలో భాగంగా ప్రభుత్వం ధాన్యం కొనుగోలు కేంద్రాల ద్వారా కొనుగోలు చేసి ,రైతులకు మద్దతు ధర చెల్లించి ,రైతుల వద్ద నుండి కొనుగోలు చేయడం జరుగుతుందని తెలిపారు. నేటికి 26,391 మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరణ పూర్తయిందన్నారు. వర్షాల నేపథ్యంలో కొనుగోలు ప్రక్రియకు ఎలాంటి అవాంతరాలు లేకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. కొనుగోలు కేంద్రాల్లో టార్పాలిన్ కవర్లు, ప్యాడి క్లీనర్లు, తేమ యంత్రాలు వంటి అవసరమైన సదుపాయాలు సమృద్ధిగా ఉండేలా చూడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రయాణికులు కార్మికుల భద్రత ఏది

- **హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ అధ్యక్షుడు మెట్టుశ్రీధర్**

**టీ మీడియా నవంబర్ 03:సంగారెడ్డి ప్రతినిధి:**



రాష్ట్రంలో వరుస ప్రమాదాల కారణంగా ప్రజలు ప్రాణాలు కోల్పోవడానికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ అసమర్థత అధికారుల అలసత్వమే కారణమని ఉమ్మడి మెదక్ జిల్లా హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ అధ్యక్షుడు మెట్టుశ్రీధర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. మైనింగ్ వ్యాపారులు నిబంధనలకు విరుద్ధంగా అధికలోడుతో వాహనాలను నడపడం కారణంగా దుమ్ము ధూళి వాహనదారులపై పడటం నెంబర్ ప్లేట్లు లేకుండా ఇష్టారితిన రోడ్లపై వాహనాలు తిరుగితున్న వారి పై అధికారులు చర్యలు తీసుకోకపోవడం కారణంగానే ప్రమాదాలు జరుగుతున్నాయన్నారు. పటాన్ చెరు నియోజకవర్గ పరిధిలోని లక్డారం గ్రామంలో అధిక లోడు కలిగిన టిప్పర్ ల కారణంగా అనేకమంది ప్రాణాలు కోల్పోయారని తరచు జాతీయరహదారి 65 పైన ప్రమాదాలకు ఒవర్లోడ్ టిప్పర్లు కారణం అవుతున్నాయని మెట్టుశ్రీధర్ గుర్తు చేశారు. ప్రవేటు బస్సు ట్రావెల్ ప్రమాద ఘటన మరువకముందే ఇటువంటిది జరగడం దురదృష్టకరమని కంపెనీలొ ప్రమాదాల కారణంగా అనేకమంది కార్మికులు మరణిస్తున్నారు కాబట్టి ప్రభుత్వం కార్మికులు ప్రయాణికుల భద్రత పై ప్రత్యేక దృష్టి సారించాలని ప్రమాదాలు జరిగినప్పుడు మాత్రమే తనిఖీలు చేస్తున్న అధికారులు నిద్రమత్తు వీడి ప్రజల ప్రాణాలను కాపాడాలని ఈ సందర్భంగా మెట్టు శ్రీధర్ డిమాండ్ చేశారు.




## విద్యార్థులకు క్రీడా దుస్తుల పంపిణి

**టీ మీడియా,నవంబర్ 3,ఎండపల్లి:**
జిల్లా పరిషత్ హైస్కూల్ కొండాపూర్ విద్యార్థులకు ఉమ్మడి మండలాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పి సి సి మెంబెర్ తాటిపర్తి శైలేందర్ రెడ్డి,ప్రముఖ వైద్యులు రాష్ట్ర ఐఎంఏ వైస్ ప్రెసిడెంట్ డాక్టర్ డి గురవారెడ్డి,మాజీ సింగిల్ విండో చైర్మన్ డి రాజిరెడ్డి సహకారంతో సోమవారం 65,మంది విద్యార్థులకు క్రీడల దుస్తులు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా దాతలుమాట్లాడుతూ.ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు ప్రైవేట్ పాఠశాలలకు దిటుగా క్రీడాలల్లో చదువులో రానించాలని మంచి మార్కులు సాధించాలని విద్యార్థులు ఆటల పోటీల్లో పాల్గొనడం వల్ల ఆరోగ్యం గా ఉంటారని విద్యార్థులకు భవిష్యత్ లో క్రీడలల్లో విజయం సాధించిన పత్రాలు ఉద్యోగ వేటలో తొడ్పాడుతాయాని అన్నారు.దాతల కు విద్యార్థుల తల్లి తండ్రులు పాఠశాల ఉపాధ్యాయులు గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు.

## జాతరలో మామూళ్లలో అధికారులు

**టీ మీడియా, నవంబర్ 3 ,చిన్న చింతకుంట:**




మహబూబ్నగర్ జిల్లా దేవరకద్ర నియోజకవర్గం చిన్న చింతకుంట మండలంలోని శ్రీ కురుమూర్తి స్వామి బ్రహ్మోత్సవాల జాతరలో నిబంధనలకు పాతరవేశారు. ఏరులై పారుతున్న మద్యం విక్రయాలు. మద్యం ప్రభావంతో భక్తులకు ప్రాణహాని మహిళలకు భద్రత దృశ్యచాలా ప్రమాదం. జాతరకు ఐదు కిలోమీటర్ల పరిధిలో మద్యం విక్రయాలు నిషేధం అనే ప్రభుత్వ నిబంధనలకు నిర్లక్ష్యం వహించారు. పండుగ ఆధ్యాత్మిక వాతావరణం క్షీణత భక్తులకు తీవ్ర అసౌకర్యంఅందోళనలో భక్తులు. భక్తి వాతావరణం చెడగొట్టే పని వైన్స్ దుకాణదారులు చేస్తున్నారని, ప్రభుత్వ యంత్రాంగం, పాలక వర్గం, ప్రొహిబిషన్ %ఇ% ఎక్సైజ్ శాఖ నిర్లక్ష్యం వహిస్తున్నాయి. నియమావళిని అమలు చేయాల్సిన అధికార యంత్రాంగం స్పందన లేకుండా నిశ్చలం మామూళ్ల మత్తు సాంప్రదాయక భక్తి జాతరను వ్యాపార ప్రయోజనాల కోసం వాడుకుంటున్న మద్యం మాఫియాలు. అక్రమ మరియు మద్యం విక్రయాలపై స్పెషల్ డ్రైవ్ చేపట్టి, జాతర పరిధిలో పూర్తి మద్య నిషేధం కఠినంగా అమలు చేసి, ప్రశాంత, పవిత్ర వాతావరణం కల్పించాలని భక్తుల విజ్ఞప్తి.

## కురుమూర్తి స్వామి హుండీ లెక్కింపు

**టీ మీడియా, నవంబర్ 3 ,చిన్న చింతకుంట:**



మహబూబ్నగర్ జిల్లా దేవరకద్ర నియోజకవర్గం చిన్న చింతకుంట మండలం శ్రీ కురుమూర్తి స్వామి దేవస్థానం అమ్మాపురం గ్రామం బ్రహ్మోత్సవాల సందర్భంగా శ్రీ స్వామివారి మొదటి హుండీ లెక్కింపు చేయగా వచ్చిన రూపాయలు రూ 28,70,536 వచ్చిందని ఆలయ పాలకమండలి చైర్మన్ జి గోవర్ధన్ రెడ్డి బ్రహ్మోత్సవాల దేవాదాయ శాఖ స్పెషల్ ఆఫీసర్ రఘునాథ్, కురుమూర్తి వెంకటేశ్వర రెడ్డి పాలకమండల్ సభ్యులు భారతమ్మ గోపాల్, రాములు ఉంద్యాల శేఖర్ భాస్కరాచారి, నాగరాజ్ కమలాకర్, బాదం వెంకటేశ్వర్లు,చక్రవర్ధన్ రెడ్డి శ్రీధర్ రెడ్డి, నెల్లి ప్రభాకర్ రెడ్డి ఆలయ అర్చకులు వెంకటయ్య సత్యనారాయణ అనంత విజయ్, లక్ష్మి నరసింహ సేవా సమితి మహిళలు ఆలయ సిబ్బంది భక్తులు పాల్గొన్నారు.

## బెట్టింగ్ యాప్‌కు కానిస్టేబుల్ బలి

**టీ మీడియా , నవంబర్ 3 ,సంగారెడ్డి :**



బెట్టింగ్ యాప్‌లు, ఆన్‌లైన్ గేమ్‌లు ఎంతోమంది ప్రాణాలు తీస్తున్నాయి.. వాటి జోలికి వెళ్ళొద్దని ఎన్నిసార్లు.. చెప్పినా కొంతమంది మాత్రం అస్సలు మారడం లేదు. కష్టపడి సంపాదించిన డబ్బులతో పాటు ఆస్తులు అమ్ముకుంటున్నారు.. చివరికి ప్రాణాలు కూడా తీసుకుంటున్నారు.. ఇలాంటి ఘటనే తాజాగా తెలంగాణలోని సంగారెడ్డిలో చోటు చేసుకుంది.. వివరాల్లోకి వెళ్తే బెట్టింగ్ భూతం కానిస్టేబుల్‌ను బలిగొంది.. ఈ సంఘటన సంగారెడ్డి పోలీస్ డిపార్ట్‌మెంట్‌లో కలకలం రేపింది. చిన్న, పెద్ద ఉద్యోగస్తులు, నిరుద్యోగులు అంటూ ఎటువంటి తేడా లేకుండా ఈ బెట్టింగ్ భూతం ఆఖరికి పోలీసు వ్యవస్థను కూడా తాకింది.. చేతికి అందిన కొడుకు ప్రభుత్వ ఉద్యోగం చేస్తున్నారాన్న సంతోషం ఆ కుటుంబానికి ఎక్కువ రోజులు లేకుండా చేశాయి.. వివరాల ప్రకారం.. కల్హేరు మండల కేంద్రానికి చెందిన సందీప్ కి గత సంవత్సరం కానిస్టేబుల్ ఉద్యోగం వచ్చింది. అతను సంగారెడ్డిలోని టౌన్ పోలీస్ స్టేషన్లో కానిస్టేబుల్ గా విధులు నిర్వహిస్తున్నారు.. సందీప్ కు చిన్న వయసులోనే ప్రభుత్వ ఉద్యోగం రావడంతో, ఆ కుటుంబ సభ్యులు కూడా ఎంతో సంతోషించారు.. కానీ సందీప్ లోన్ యాప్, బెట్టింగ్ గేమ్ లకు అలవాటు పడి తన ప్రాణాన్ని తీసుకోవడంతో కుటుంబసభ్యులు కన్నీరుమున్నీరుగా విలపిస్తున్నారు..సందీప్ పట్టుదలతో చదివి 2024 బ్యాచ్ లో కానిస్టేబుల్ గా ఉద్యోగాన్ని సంపాదించి సంగారెడ్డి పట్టణ పోలీస్ స్టేషన్లో విధులు నిర్వహిస్తున్నాడు.. విధుల్లో కూడా ఎప్పుడు చురుగ్గా ఉండేవాడు.. కాగా గత రెండు రోజులుగా సందీప్ ముభావంగా ఉంటున్నాడని, ఎప్పుడు ఏదో తెలియని భయంతో ఉండేవారని తోటి ఉద్యోగులు చెప్పుకొచ్చారు.. ఏం జరిగిందో తెలియదు.. ఈ రోజు పోలీస్ స్టేషన్ లోని ఆమ్స్ బెల్ నుంచి పిస్టల్ తీసుకొని సంగారెడ్డి కేంద్రంలోని మహబూబ్ సాగర్ వద్ద సాయంత్రం నాలుగు గంటల సమయంలో తన ఛాతీపై తుపాకీతో కాల్చుకొని చనిపోయాడు.

బెట్టింగ్ వల్లే చనిపోయారని ప్రచారం జరుగుతున్నా పూర్తి సమాచారం తెలియాల్సి ఉంది.. మృతునికి తల్లి, చెల్లి మాత్రమే ఉన్నారు.. సందీప్ వార్త విన్న కుటుంబ సభ్యులు శోకసముద్రంలో మునిగిపోయారు.

## జిల్లాలో పోలీస్ యాక్ట్

- **జిల్లా ఎస్పీ శ్రీనివాసరావు**

**టీ మీడియా, నవంబర్ 3,మెదక్ జిల్లా ప్రతినిధి:**



జిల్లా శాంతి భద్రతల పరిరక్షణ దృష్ట్యా నవంబర్ 3 నుండి 30 వ తేదీ వరకు జిల్లా వ్యాప్తంగా 30, 30(ఎ) పోలీసు యాక్ట్ %-% 1861 అమలులో ఉంటుందని జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాస రావు, తెలిపారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ పోలీసు అధికారుల ముంద స్తు అనుమతి లేకుండా ఏవిధమైన ధర్నాలు, రాస్తారోకోలు, నిరసనలు, ర్యాలీలు, పబ్లిక్ మీటింగ్స్, సభలు, సమావేశాలు నిర్వహించడం నిషేధమని జిల్లా ఎస్పీ తెలిపారు.అలాగే ప్రజల/ప్రభుత్వ ఆస్తులకు నష్టం కలిగించే చట్టవ్యతిరేక చర్యలు, అశాంతి సృష్టించే ప్రయత్నాలు ఎట్టి పరిస్థితుల్లోనూ సహించబోమని స్పష్టం చేశారు. శాంతి భద్రతల నిర్వహణలో ఎవరైనా విఘాతం కలిగిస్తే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. జిల్లా ప్రజలు, ప్రజా ప్రతినిధులు, వివిధ సంఘాల నాయకులు ఈ విషయంలో పోలీసులు చేపడుతున్న చర్యలకు సహకరించాలని ఎస్పీ విజ్ఞప్తి చేశారు.



## ఎకరానికి రూ.50 వేల నష్టపరిహారం ఇవ్వాలి

**టీ మీడియా , నవంబర్ 3 ,నాగర్కర్నూల్:**
మొంథా తుఫాన్ కారణంగా కురిసిన వర్షాలతో రైతులు తీవ్ర నష్టపోయారని ప్రభుత్వం ఎకరానికి 50 వేల పంట నష్టపరిహారం చెల్లించాలని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు గుంపల్లి అశోక్ డిమాండ్ చేశారు. ఆదివారం మండలంలోని బోయపూర్ గ్రామంలో పంట పొలాలను పరిశీలించారు.రైతులు ఎకరానికి 40వేల వరకు ఖర్చు పెట్టి పంటలు నష్టపోయారని, అప్పుల బారిన పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వ్యవసాయ అధికారులు గ్రామాల్లో పర్యటించి నష్టాన్ని అంచనా వేసి వెంటనే పరిహారం చెల్లించాలని కోరారు.మండల కార్యదర్శి హనుమంతు, నాయకులు రమేష్, వెంకటయ్య పాల్గొన్నారు.

## ఔట్సోర్సింగ్ ఉద్యోగుల ఆత్మీయ సభ

- **జిల్లా అధ్యక్షుడు భరత్**

**టీ మీడియా , నవంబర్ 3 ,వనపర్తి :**



వనపర్తి జిల్లా అవుట్ సోర్సింగ్ ఉద్యోగుల జేఏసీ సమావేశము ఈరోజు వనపర్తి పాలిటెక్నికల్ కాలేజీ ఆవరణలో జిల్లా అధ్యక్షులు భరత్, జిల్లా ప్రధాన కార్యదర్శి గుంటి వినోద్ సాగర్ అధ్యక్షతన సమావేశం జరిగింది. ఈ సమావేశంలో నవంబర్ 9 వ తారీఖున ఆదివారం ఉదయం 10 గంటలకు మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలో ఉమ్మడి జిల్లా అవుట్ సోర్సింగ్ ఉద్యోగుల ఆత్మీయ సభ నిర్వహించనున్నారు.ఈ సభకు ముఖ్య అతిథులుగా రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు జి.చిన్నారెడ్డి గారు ఎమ్మెల్సీ ప్రొఫెసర్ కోదండం సార్ హాజరవుతున్నారు. ఇందులో ముఖ్యమైన డిమాండు ఔట్సోర్సింగ్ ఉద్యోగులకు కార్పొరేషన్ ఏర్పాటు చేయడము మరియు సమాన పనికి సమాన వేతనము అవుట్సోర్సింగ్ ఏజెన్సీని రద్దు చేయడం ఉద్యోగ భద్రత కల్పించడం తదితర డిమాండ్లపై ఈ సభను నిర్వహిస్తున్నాము కనుక వనపర్తి జిల్లాలోని ప్రతి ఔట్సోర్సింగ్ ఉద్యోగి ఈ సభకు హాజరై విజయవంతం చేయాలని అవుట్సోర్సింగ్ ఉద్యోగుల ఐక్యతను,బలాన్ని కనపర్చాలని చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ధర్మ, రఘు, తదితరులు పాల్గొన్నారు.

## కొనుగోలు కేంద్రాలు

- **ప్రారంభించిన మార్కెట్ కమిటీ చైర్మెన్**

**టీ మీడియా,నవంబర్3, ఎండపల్లి:**



సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ఆదేశాల మేరకు ఉమ్మడి వెల్గటూర్ మండలాల మార్కెట్ కమిటీ చైర్మన్ గుండేటి గోపిక జితేందర్ రెడ్డి సోమవారం చర్లపల్లి, కొండాపూర్,ఎండపల్లి, అంబారి పేట,గుల్లకోట, కొత్తపేట గ్రామాలల్లో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభించారు.ఈ సందర్భంగా మార్కెట్ చైర్మెన్ గోపిక మాట్లాడుతూ.వరి కొనుగోలు విషయాలల్లో రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండ తగిన సౌకర్యాలు కల్పిస్తూ వెను వెంటనే తూకం వెయ్యాలని కొనుగోలు కేంద్రాల నిర్వాహకులకు హమాలీలకు సూచించారు.ఈకార్యక్రమలోఉమ్మడి వెల్గటూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తాటిపర్తి శైలేందర్ రెడ్డి,తహసిల్దార్ ఎడ్ల అనిల్ కుమార్,ఎంపీడీవో ఉప్పరపల్లి నరేష్ కుమార్,ఎండపల్లి వ్యవసాయ అధికారి కామల్ల మహేష్,ఏఈఓఎస్ లావణ్య, ఏపిఎం తులసిమాత,సిసి జక్క శ్రీనివాస్,నాయకులు మహ్మద్ అభి,రమణ రెడ్డి మెరుగు మురళీధర్ గౌడ్, సందీప్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## హిందుజా గ్రూప్ రూ.20 వేల కోట్ల పెట్టుబడులు

(మొదటిపేజీ తరువాయి...)

ఆహ్వానించేందుకు లండన్ పారిశ్రామికవేత్తలతో ముఖ్యమంత్రి చంద్రబాబు సమావేశాలు నిర్వహించారు. లండన్?లో ఆక్టోపస్ ఎనర్జీ ఇంటర్నేషనల్ డైరెక్టర్ క్రిస్ ఫిట్జార్డ్‌తో సీఎం భేటీ అయ్యారు. లండన్?లో అతిపెద్ద విద్యుత్ సరఫరాదారు సంస్థగా ఆక్టోపస్ ఎనర్జీ ఇంటర్నేషనల్ ఉంది. పునరుత్పాదక విద్యుత్ రంగంలో ఏపీలో పెట్టుబడులు పెట్టాలని ఆక్టోపస్ ఎనర్జీని చంద్రబాబు ఆహ్వానించారు .అమరావతి, విశాఖలలో నూతన టెక్నాలజీ ద్వారా విద్యుత్ సరఫరా నియంత్రణ రంగంలో పని చేసేందుకు అవకాశాలు ఉన్నాయని వివరించారు. క్లీన్ ఎనర్జీ, స్మార్ట్ గ్రిడ్, డేటా అనలిటిక్స్ రంగాల్లో ఏపీలో పని చేసేందుకు అవకాశాలు ఉన్నాయని ఆక్టోపస్ ఎనర్జీ ప్రతినిధులకు స్పష్టం చేశారు. 160 గిగావాట్లు గ్రీన్ ఎనర్జీ ఉత్పత్తి చేసేలా ఏపీ లక్ష్యం పెట్టుకుందని తెలిపారు. విద్యుత్ రంగంలో ప్రభుత్వ పాలసీలు, ఈ రంగంలో ఏపీ నిర్దేశించుకున్న లక్ష్యాలను వివరించారు. రాష్ట్రానికి వచ్చి పెట్టుబడులు పెట్టాలని ఆహ్వానించారు. మరోవైపు ఆంధ్రప్రదేశ్‌లో ఉన్న అవకాశాల గురించి చర్చించేందుకు రోల్స్ రాయిస్ గ్రూప్ చీఫ్ ట్రాన్స్‌ఫర్మేషన్ ఆఫీసర్ నిక్కీ గ్రేడీ స్మిత్‌తో సీఎం చంద్రబాబు సమావేశం అయ్యారు. పలు అంశాలపై చర్చించారు.



## జూబ్లీహిల్స్‌లో నువ్వానేనా

(మొదటిపేజీ తరువాయి...)

మంత్రులు కిషన్?రెడ్డి, బండి సంజయ్? ఇతర నాయకులు ముమ్మర ప్రచారం చేస్తున్నారు. బస్తీల్లో ఇతర పార్టీల అభ్యర్థులు, స్వతంత్రులు తమదైన శైలిలో ప్రచారం చేస్తున్నారు.

**ఎర్రగడ్డ, షేక్‌పేట, బోరబండల్లో మైనారిటీలు కీలకం**
ఈ జూబ్లీ హిల్స్? ఉప ఎన్నికల్లో ఎక్కువ ఓటర్లు ఉన్న రహమత్??నగర్?, ఎర్రగడ్డ, షేక్?పేట డివిజన్లే ప్రధానంగా అభ్యర్థి విజయాన్ని నిర్ణయించనున్నారు. ఆ తర్వాత మైనారిటీ ఓటర్లు ఉన్న బోరబండకూ ప్రత్యేక స్థానం ఉంది. పేరుకే జూబ్లీహిల్స్? అయినప్పటికీ కాలనీలు, బస్తీలు, మురికివాడలే అధికం. రహమత్??నగర్? దాదాపు 70 వేల ఓట్లు ఉన్నట్లు అంచనా. గడిచిన శాసనసభ ఎన్నికల్లో బీజేపీ, కాంగ్రెస్? పోటీ పడ్డాయి. బీఆర్?ఎస్? ముందు నిలిచింది. లోక్?సభకు వచ్చేసరికి కాంగ్రెస్? పుంజుకుంది. ఎర్రగడ్డ, షేక్?పేట, బోరబండల్లో మైనారిటీలు కీలకం. ఈ నియోజకవర్గం మొత్తంలో 1.10లో లక్షలకు పైగా మైనారిటీ ఓటర్లు ఉంటారని పార్టీలు అంచనా వేస్తుండగా ఈ నాలుగు డివిజన్ల పరిధిలోనే ఎక్కువ మంది ఉన్నారు.

**బీసీ రిజర్వేషన్ల అంశం తెరపైకి రావడంతో**
ఈ ఉప ఎన్నికలో బీసీ ఓటు కూడా కీలకంగా మారింది. రాష్ట్రవ్యాప్తంగా బీసీల రిజర్వేషన్ల అంచనా వేస్తున్న పార్టీలు వారిని ఆకట్టుకునే ప్రణాళికలు రచిస్తున్నారు. వెంగళరావునగర్?, సోమాజిగూడ, యూసఫ్?గూడ ప్రాంతాల్లో పలు చేతివృత్తుల కాలనీలు ఉన్నాయి. మున్నూరుకాపులు, గౌడలు, యాదవులు తదితర బీసీ వర్గాల ఓట్లు ఉప ఎన్నికలో ప్రధానమవుతున్నాయి. క్రైస్తవ సంఘాల్లో కూడా బీసీలు ఉన్నారు.ఈ నియోజకవర్గ వ్యాప్తంగా బీసీలు వివిధ పార్టీల కింద విస్తరించి ఉన్నారు. పార్టీల నాయకులు ఆయా సంఘాల నేతలను పిలిపించుకుని చర్చిస్తున్నారు. వెంగళరావునగర్?తోపాటు సోమాజిగూడ డివిజన్? గేటెడ్? కమ్యూనిటీలు, పెద్ద పెద్ద అపార్టుమెంట్లు ఉన్నాయి. వీటిలో ఒకేచోట పెద్ద సంఖ్యలో ఓటర్లు నివసిస్తున్నారు. దీంతో పలు సంఘాల వారితో కొందరు పార్టీ బాధ్యులు ఒప్పందాలు చేసుకుంటున్నారు. కొన్ని కాలనీలకు చెందిన ముస్లిం, క్రైస్తవ మత పెద్దలతోనూ మాట్లాడుతున్నారు.